PEOPLES DAIRY
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
RNI NO: TEL/TEL/2009/28544

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు
జిల్లాల వారీగా స్టాఫర్లు కావలెను
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...
9493019044, 9618509859
పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | సంచిక : 23 | Vol : 15 | Issue : 23 | Editor : KONDAPARTHI KIRAN | CELL:9493019044 | కరీంనగర్, గురువారం 22 మే 2025 | Karimnagar, Thursday 22 May 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00



అందాల 'రాక్షసి'
## చీకట్లో 'జ్యోతి'!

- పహల్గామ్ దాడి వెనుక లేడీ యూ ట్యూబర్??
- తీగ లాగితే కదులుతున్న డొంక
- పాక్‌లో ప్రముఖులతో పరిచయాలు
- దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న జ్యోతి మల్హోత్రా గూఢచర్యం
- బయల్పడుతున్న షాకింగ్ విషయాలు
- ఉగ్రదాడికి రెండు నెలల ముందు పాక్‌లో జ్యోతి పర్యటన!
- అనేక కోణాల్లో లోతుగా జరుగుతున్న దర్యాప్తు

2వ పేజీలో..



## భారీ వర్షసూచన

- 'మే' నెలలో విచిత్రం
- ఎండలకు బదులు వర్షాలు...
- ఈనెల 26 వరకు వానలే వానలు
- ప్రకటించిన వాతావరణ శాఖ

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** మే నెలలో ఎండలు మండుతాయి అని అందరూ భావించిన సమయంలో ఊహించని విధంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన కారణంగా రానున్న ఐదు రోజులు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ప్రస్తుతం బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతుండగా, రాబోయే 12 గంటల్లో అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. బుధవారం అర్ధరాత్రికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, అది గురువారం అర్ధరాత్రికి వాయుగుండంగా మారుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే 36 గంటల్లో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడుతున్న కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలోని భారీ వర్షాలు (మిగతా 2లో...)

### హైదరాబాద్‌కు రెడ్ అలర్ట్..

- ఎవరూ బయటకు రావొద్దంటున్న అధికారులు



మరోసారి గర్జించిన తుపాకులు

28 మంది మావోయిస్టులు మృతి

పచ్చటి అడవిలో ఏరులై పారిన నెత్తురు

మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్

2వ పేజీలో..

## తూటాల వర్షం!

### ముగిసిన నంబాల ప్రస్థానం...

నేలకొరిగిన సుప్రీం కమాండర్?

ఎవరీ నంబాల కేశవరాజు అలియాస్ బసవరాజు

2వ పేజీలో..

అంతర్వాహినిలో
## భక్తి ప్రవాహం...!

- ఏడో రోజుకు చేరుకున్న సరస్వతి పుష్కర ఘట్టం
- వేలాదిగా తరలివస్తున్న భక్తులు
- కాళేశ్వరంలో సందడే సందడి

7వ పేజీలో..



ఆదాయం
## పెరిగేలా...

- తెలంగాణలో భూముల మార్కెట్ విలువ పెంపు యోచన!
- కసరత్తు ప్రారంభించిన అధికారులు
- త్వరలోనే సర్కార్ తుది నిర్ణయం

2లో



## రెండు కళ్లు చాలవు!

- సుందరంగా ముస్తాబైన ఓరుగల్లు రైల్వే స్టేషన్
- అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో పూర్తయిన ఆధునీకరణ పనులు
- స్టేషన్ ఆవరణలో ఉట్టిపడుతున్న కాకతీయ కళావైభవం
- జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ

2వ పేజీలో..

# తూటాల వర్షం...

- మరోసారి గర్జించిన తుపాకులు
- 28 మంది మావోయిస్టులు మృతి
- పచ్చటి అడవిలో ఏరులై పారిన నెత్తురు
- మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ
- మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్

పీపుల్స్‌డైరీ-క్రైం బ్యూరో : ఆపరేషన్ కగార్‌లో భాగంగా బలగాలు మావోయిస్టులపై విరుచుకుపడుతున్నాయి. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా వేలాది మంది పోలీసులు అత్యాధునిక ఆయుధాలతో మావోలకు ఊపిరిసల్పకుండా క(కు)మ్మేస్తున్నాయి. తాజాగా.. చత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. దీంతో, మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. దాదాపు 28 మంది మావోయిస్టులు ఈ ఎన్ కౌంటర్ లో మరణించినట్లు తెలుస్తోంది. ఇందులో చంద్రబాబు పైన అలిపిరిలో బాంబుదాడి సూత్రధారి నంబాల కేశవరాజు అలియాస్ బసవరాజు మరణించినట్లు సమాచారం. ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలైనట్లు తెలుస్తోంది. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ వర్మ తెలిపారు.

బుధవారం ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతు న్నట్టు సమచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగు తోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.



## ముగిసిన కేశవరావు ప్రస్థానం..

- నేలకొరిగిన సుప్రీం కమాండర్?
- ఎవరీ నంబాల కేశవరాజు అలియాస్ బసవరాజు

గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా నంబాల కేశవరావు పనిచేశారు.

వరంగల్ ఆర్‌ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. కేశవరావుది మిలిటరీ వ్యూహరచనలో అందెవేసిన చేయి. అత్యాధునిక పేలుడు పదార్థాల వినియోగంలో, పేలుళ్లకు సంబంధించిన అధునాతన ప్రక్రియల ఆచరణలోనూ కేశవరావు నిపుణుడు. మావోయిస్టు పార్టీ సైనిక విభాగానికి కేశవరావు కీలక వ్యూహకర్త. మావోయిస్టు పార్టీలోని అత్యున్నత సైనిక విభాగం సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలను ఆయన నిర్వర్తించారు.

2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరాలు సూత్రధారిగా ఉన్నారు. చంద్రబాబు పై అలిపిరిలో బాంబుదాడి ప్రధాన సూత్రధారి.. అలాగే.. తాజాగా ఏపీలో అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే సోములపై దాడి వ్యూహకర్త కేశవరావేనని చెబుతున్నారు. పార్టీ కేంద్ర కమిటీ సెక్రెటరీ ఎన్కౌంటర్‌లో మృతి చెందడం.. మావోయిస్ట్ పార్టీ చరిత్రలోనే అతి భారీ నష్టంగా పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్ కు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# చీకట్లో జ్యోతి

- పహల్గామ్ దాడి వెనుక యూట్యూబర్??
- తీగ లాగితే కదులుతున్న డొంక
- పాక్‌లో ప్రముఖులతో పరిచయాలు
- దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న జ్యోతి మల్హోత్రా గూఢచర్యం
- బయల్పడుతున్న షాకింగ్ విషయాలు
- ఉగ్రదాడికి రెండు నెలల ముందు పాక్‌లో జ్యోతి పర్యటన!
- అనేక కోణాల్లో లోతుగా జరుగుతున్న దర్యాప్తు

**పీపుల్స్‌డైరీ-నెట్‌వర్క్ :** పాక్‌కు గూడచర్యం కేసులో జ్యోతి మల్హోత్ర వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారి ప్రకంపనలు సృష్టిస్తోంది. అనేక కోణాల్లో లోతుగా జరుగుతున్న దర్యాప్తులో తీగలాగితే డొంక కదులుతోంది. అనేక షాకింగ్ విషయాలు బయపడుతున్నట్టు సమాచారం. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కాస్త సద్దుమణుగుతున్న తరుణంలో, జ్యోతి మల్హోత్రా అనే మహిళ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. హర్యానాలో పుట్టి, పాకిస్థాన్ గూఢచారిగా మారిన ఆమె కథ వింటే ఒళ్లు గగుర్పొడుస్తుంది. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి, తన మాటలతో, అందాలతో లక్షలాది మందిని ఆకర్షించిన జ్యోతి మల్హోత్రా అసలు ముఖం 2023లో పాకిస్థాన్‌కు వెళ్లినప్పుడే బయటపడింది. అక్కడ ఐఎస్ఐ ఏజెంట్ డానిష్‌తో పరిచయం ప్రేమగా మారి, చివరకు దేశద్రోహానికి దారితీసింది.

యూట్యూబర్ ముసుగులో భారత సైనిక స్థావరాలను చిత్రీకరించి, మన దేశ రహస్యాలను పక్కాగా డానిష్‌కు చేరవేసింది. చివరికి 2024లో హర్యానా-పంజాబ్ సరిహద్దుల్లో సంచరిస్తూ సైనికుల కదలికలను చేరవేస్తుండగా అనుమానం వచ్చి అరెస్టయ్యింది. ఆమె ఫోన్ పరిశీలించగా టెర్రరిస్టులతో సంబంధాలున్నట్లు నిర్ధారణ అయింది. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమెకు సంబంధించిన కొన్ని





కొత్త కోణాలు పోలీసులు దర్యాప్తులో భాగంగా బయటపెట్టారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి కేవలం రెండు నెలల ముందు, జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌లో పర్యటించినట్లు పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, ఫొటోలు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు మరియు ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి. ఒక వీడియోలో మల్హోత్రా లాహోర్‌లోని ఒక రెస్టారెంట్‌లో కొంతమంది వ్యక్తులతో కలిసి భోజనం చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, ఆమెతో పాటు ఉన్న ఆ వ్యక్తులు ఎవరు అనే విషయంపై పోలీసులు ఇంకా స్పష్టతనివ్వలేదు.

**పాక్ ప్రముఖులతో పరిచయాలు**

అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, మరొక ఫొటోలో జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె, ప్రస్తుతం పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రిగా ఉన్న మరియం నవాజ్ షరీఫ్‌తో కలిసి కనిపించింది. ఈ ఫొటో ఇప్పుడు తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. పాక్ లోని ఒక రాజకీయ నాయకురాలితో, అదీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారితో జ్యోతి మల్హోత్రాకు ఉన్న పరిచయంపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలన్నీ జ్యోతి మల్హోత్రాపై ఉన్న గూఢచర్యం ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడితో ఆమె పాకిస్థాన్ పర్యటనకు ఏమైనా సంబంధం ఉందా అన్న కోణంలో కూడా దర్యాప్తు అధికారులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# రెండు కళ్లు చాలవు...!

- సుందరంగా ముస్తాబైన ఓరుగల్లు రైల్వే స్టేషన్
- అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో పూర్తయిన ఆధునీకరణ పనులు
- స్టేషన్ ఆవరణలో ఉట్టిపడుతున్న కాకతీయ కళావైభవం
- జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ

పీపుల్స్‌డైరీ-వరంగల్ : రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మార్చేస్తుంది భారతీయ రైల్వే. అమృత్ భారత్ స్టేషన్‌ల పథకంలో భాగంగా ఊహించని విధంగా అభివృద్ధి చేస్తుంది. తెలంగాణా రాష్ట్రంలోనూ మొత్తం 40 స్టేషన్లను అభివృద్ధి చేస్తూ జాతికి అంకితం ఇస్తుంది. ఇక ఆ క్రమంలోనే వరంగల్ రైల్వే స్టేషన్‌ను ఎయిర్‌పోర్ట్‌లా ఆధునీకరించారు. వరంగల్ రైల్వేస్టేషన్.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడానికి ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్స్ స్కీమ్ లో అభివృద్ధి చేయబడింది. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా 25.41కోట్ల నిధులతో నిర్మించిన అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయబడుతున్న ఈ రైల్వేస్టేషన్ ఎటు చూసినా అధునాతనంగా తయారైంది.

దాదాపు 6వేల కోట్లతో దేశవ్యాప్తంగా 1200 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ప్రణాళిక రూపొందించి చేస్తున్న అమృత్ స్టేషన్ల పథకంలో భాగంగా వైభవాన్ని సంతరించుకుంది వరంగల్ రైల్వే స్టేషన్. ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుంది. కాకతీయుల వైభవం ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో సికింద్రాబాద్ తర్వాత అంతటి కీలకమైన వరంగల్ రైల్వే స్టేషన్. కేరళ, తమిళనాడు, ఏపీ నుండి ఢిల్లీకి వెళ్లే రైళ్లతో ఉత్తర, దక్షిణ భారతదేశాల కూడలిగా ఉంది. కాకతీయుల చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా ఈ రైల్వే స్టేషన్ ను అద్భుతంగా తీర్చిదిద్దారు. రైల్వేస్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే స్టేషన్ ముఖద్వారాన్ని కాకతీయ కళాతోరణం శైలిలో నిర్మించారు. రైల్వే స్టేషన్ ఎంట్రన్స్ లో స్తంభాలపై అద్భుతంగా ఏనుగుల శిల్పాలను తీర్చిదిద్దారు. 12 మీటర్ల వెడల్పుతో, మూడు లిఫ్టులు, నాలుగు ఎస్కలేటర్లు, అతి పెద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. అంతేకాదు దివ్యాంగుల కోసం, వృద్ధుల కోసం వారు ఈజీగా నడవడం కోసం ప్రత్యేకంగా రాంప్ లను నిర్మించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణం మొత్తం ఎల్‌ఈడి లైట్ల వెలుగులతో, ఎటు చూసినా డిజిటల్ డిస్ప్లే బోర్డులు, ఏది ఎక్కడ ఉందో ప్రయాణికులకు అర్థమయ్యేలా చూపించే సైన్ బోర్డులతో ఆధునికత ఉట్టిపడేలా నిర్మాణం చేశారు. ప్రయాణికులు వేచి ఉండడానికి ఆధునిక ఫర్నిచర్ తో విశాలమైన వెయిటింగ్ హాల్స్ ను నిర్మించారు. మెరుగైన పార్కింగ్ సౌకర్యాన్ని, పరిశుభ్రమైన టాయిలెట్స్ నిర్మాణం చేశారు. రైల్వే స్టేషన్లో పనిచేసే ఉద్యోగుల నిమిత్తం ప్రత్యేక భవనాలను నిర్మించారు. ప్రతి ప్లాట్ఫామ్ పైన రేకులతో పైకప్పు వేశారు. రైల్వే స్టేషన్ గోడలపైన అద్భుతమైన కళాకృతులను చిత్రీకరించారు. మన భారతీయ గ్రామీణ జీవన సౌందర్యాన్ని తెలియజేసేలా అనేక చిత్రాలను గోడలపైన చిత్రీకరించి రైల్వేస్టేషన్ ప్రాంగణాన్ని సుందరీకరించారు.





# భారీ వర్షసూచన

(మొదటి పేజీ తరువాయి)

కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

మే 26వ తేదీ వరకు వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ఇప్పటికే హన్మకొండ, వరంగల్, కోదాడ, సూర్యాపేట, హుజూర్నగర్ వంటి ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో పశ్చిమ, తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్టుగా వెల్లడించింది.

**పలు జిల్లాలకు భారీ వర్ష సూచన**

నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్నగర్, వనపర్తి, జోగులాంబ, నారాయణపేట, గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మొత్తం 15 జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాగల 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని అంచనా వేసింది. వచ్చే మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రేపు కూడా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# హైదరాబాద్‌కు రెడ్ అలర్ట్..

**ఎవరూ బయకు రావొద్దంటున్న అధికారులు**

హైదరాబాద్‌లో బుధవారం భారీ వర్షం కురిసింది. చాలా ప్రాంతాల్లో కుండపోతగా వాన పడటంతో అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. మే నెల అటే.. సాధారణంగా మాడు పగిలే ఎండలు ఉంటాయి. కానీ ఈ ఏడాది మాత్రం వాతావరణం ఇందుకు భిన్నంగా ఉంది. మే నెలలో భారీ ఎత్తున వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం నాడు హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వాన కురవడంతో అధికారులు నగరవాసులకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని చెబుతున్నారు. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, నాంపల్లి, చార్మినార్, కోటి, అబిడ్స్, రామంతపూర్, అంబర్‌పేట్ సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. దీంతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. అలానే శంషాబాద్, ఆరాంఘర్, చంద్రాయణగుట్ట, అత్తాపూర్,రాజేంద్రనగర్, టోలిచౌకి, మెహదీపట్నం, లంగర్‌హౌజ్, గచ్చిబౌలి, నార్సింగ్, బండ్లగూడ, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి,పటాన్‌చెరు, మియాపూర్ ప్రాంతాల్లో రానున్న రెండు గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్న తరుణంలో బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నారు.

# ఆదాయం పెరిగేలా...

- తెలంగాణలో భూముల మార్కెట్ విలువ పెంపు యోచన!
- కసరత్తు ప్రారంభించిన అధికారులు
- త్వరలోనే సర్కార్ తుది నిర్ణయం



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ (%జవాూజ%) సమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం, ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది. రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే సీబీఏసీలో సీసీఎల్ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ భూముల మార్కెట్ విలువలను సమీక్షించి, అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. మంగళవారం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సీవీఏసీ సమావేశమై మార్కెట్ విలువలపై చర్చించింది. త్వరలో మరోసారి సమావేశమై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. భూముల విలువలను ఎంత పెంచాలనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని, అయితే ఈ పెంపు శాస్త్రీయంగా ఉండాలని థర్డ్ పార్టీ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది. అధికారులు తయారు చేసిన నివేదిక శాస్త్రీయంగా ఉందా, భూముల వాస్తవ ధరలకు, పుస్తక విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఎంత, దానిని సవరించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, శాస్త్రీయంగా పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై ఏజెన్సీ తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఈ నిర్ణయం ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా.. భూముల మార్కెట్ విలువలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# ఉపాధి పనులలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూర్, మే 21 (పీపుల్స్ డైరీ) :** ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టే పనులను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం గూడెప్పాడ్, తిరుమలగిరి గ్రామపంచాయతీలను కలెక్టర్ సందర్శించారు. గూడెప్పాడ్‌లో 16 వేల రూపాయల వ్యయంతో ఉపాధి హామీ నిధుల ద్వార చేపట్టిన అజోల్ల నిర్మాణాన్ని, లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పశువుల పాకను పరిశీలించి రైతుతో మాట్లాడి ఇట్టి నిర్మాణాల ను ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం తిరుమ లగిరి గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాన్ని సంద ర్శించి వారితో ముచ్చటించారు. ప్రతిరోజు ఉదయాన్నే పని ప్రదేశానికి వచ్చి కొలతల ప్రకారం 307 రూపాయలు ప్రతి రోజు వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. ఇంకా మీకు వ్యక్తిగత పనులైనటువంటి ఫారంపాం డు, పశువుల పాక, ఇంకుడు గుంతలు, పండ్ల తోటల పెంపకం, నాడేపు కంపోస్ట్, పౌల్ట్రీ షెడ్లు మొదలైన పనులు ఉపాధి హామీ ద్వారా చేపట్టే అవకాశం ఉన్నందున ఇట్టి అవకాశాన్ని సన్న చిన్న కారు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మేన శ్రీను,



## కలెక్టర్ ప్రావీణ్య

జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విమల, ఏపీవో రాజిరెడ్డి, డి టి భాస్కర మూర్తి, డిటిసి శ్రీధర్, ఈసీ రాము, టీఏ సురేష్, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, అనూష, శ్వేత, జి పి సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ ప్రావీణ్య

**ఆత్మకూర్, మే 21 (పీపుల్స్ డైరీ) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రా నికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయిం టెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





## శిక్షణ పొందిన మహిళలకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తా

**ఆత్మకూర్, మే 21 (పీపుల్స్ డైరీ) :** మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం ఆత్మకూర్ మండల స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టిచింగ్ మిషన్స్, స్కూల్ యూనిఫామ్స్ కుడుతున్న మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఆత్మకూరు మండలానికి ఎమ్మెల్యే సహకారం తో మనకు కుట్టు మిషన్స్ కూడా సార్ తీసుకురావడం జరిగిందని, 18 నుండి 34 వయస్సు గల మహిళలకు కుట్టు మిషన్లో శిక్షణ ఇచ్చి టెక్స్టైల్ పార్క్ లో జాబ్స్ ఇప్పించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ శ్రీనివాస్, డీపీఎం ప్రకాశ్, ఏపీఎం లలితా దేవి, సీసీ లు మండల సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి రుద్ర తదితరులు ఉన్నారు.

## ముగ్గురు వాహనదారులకు జరిమాన

**మట్టెవాడ, మే 21 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ముగ్గురు వాహనదారులకు కోర్టులో వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.1500 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మరో 21 మందికి రూ.23,000 జరిమాన విధించినట్లు సీఐ రామకృష్ణ వెల్లడించారు.

## క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ



**చిట్యాల, మే 21(పీపుల్స్ డైరీ) :** మెగా రెడ్ మిక్స్ హైదరాబాద్ వారి సౌజన్యం తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని క్రీడాకా రులకు గంగాధర్ రవీందర్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ అందజేసిన విజయలక్ష్మి

**చిట్యాల, మే 21 (పీపుల్స్ డైరీ) :** మహిళ కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సర్వ విజయలక్ష్మీ శరత్ కుమార్ మండలం లోని నవాబుపేట గ్రామ క్రీడాకారులకు వాలీబాల్‌ను గిఫ్ట్‌గా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని మానసికోల్లాసం కోసం ఆటలు యోగా లాంటివి మంచిదన్నారు.



## వలసల నివారణకు ఉపాధి పనులు



**చిట్యాల, మే 21(పీపుల్స్ డైరీ) :** గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించి వలసలను నివారించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నట్లు మండల ఏపీవో ఎండి అలీమ్ అన్నారు. వేసవికాలం కాబట్టి ఉపాధి సిబ్బంది మేట్లు కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉపాధి కూలీలకు పంచాయతీ కార్యదర్శులు తగిన వసతులు కల్పించాలన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి సి గ్రామ శివారు రాతిమాటు చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెక్నికల్ అధికారులు సూచించిన కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రతి ఉపాధి కూలీకి 307 రూపాయలు కూలీ వస్తుందన్నారు. జాబ్ కార్డు గల ప్రతి ఒక్కరు ఉపాధి పనులు చేయడానికి అర్హులు అన్నారు.

## ముదిరాజ్ సింహగర్జన విజయవంతం చేద్దాం

**శాయంపేట, మే 21 (పీపుల్స్ డైరీ) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ముదిరాజ్ సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయడానికి చేయి చేయి కలుపుదాం కలిసికట్టుగా సమిష్టి కృషితో సభను సక్సెస్ చేద్దామని,మెపా పిలుస్తోంది ప్రతి గడప నుండి సభకు వెళ్దాం,ముదిరాజ్ ల బలం బలగాన్ని చూపిద్దామని మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన హక్కులను సాధించడానికి, రాజకీయ పార్టీలకు ఓట్లప్పుడే మనం గుర్తుకు వస్తున్నాం,ఆ తర్వాత మనం వారికి గుర్తుకు రావట్లేదని అన్నారు. ముదిరాజ్ లంతా ఏకధాటిపై వచ్చి విద్య,ఉద్యోగం,సాధికారత లక్ష్యంగా మనకోసం ముందుకు పోతున్న మన మెపాకు అండగా ఉంటూ,మెపా సభకు వెళ్లి సక్సెస్ చేద్దామని పిలుపునిచ్చారు.



## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి : హెచ్ఎం




**నర్సంపేట, మే 21 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని హెచ్ఎం స్వరూప అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. చిన్నారులకు యోగా,డాన్సు, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న అంశాలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏపిసి చైర్మన్ జిల్లెల్ల భవాని,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెట్ మాస్టర్ నీరజ్‌కు "అథ్లెటిక్ కిట్" అందజేత



**గణపురం, మే 21 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి జిల్లా నుండి రెండు సార్లు రాష్ట్ర స్థాయి అథ్లెట్ పోటీలలో పాల్గొన్న అథ్లెట్ మాస్టర్ నీరజ్ కు బుధవారం భూపాలపల్లి డాక్టర్ అంబెడ్కర్ స్టేడియం లో పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా స్థానిక జెన్ కో, కేటీపీపి డివిజనల్ ఇంజనీర్ గుర్రం వినోద్ "అథ్లెటిక్ కిట్" ను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని ప్రతిభను వెలికితీసి వాళ్లకు ప్రోత్సాహం అందిస్తే అనుకున్న రంగంలో వాళ్లు ముందుకు వెళ్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు శ్యామ్ కోల, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల భార్గవ్, నాయకులు సతీష్, పెరుక రాజేష్, నార్ల కిరణ్ అథ్లెట్స్ దేవేందర్, స్టాలిన్, రఘువీర్, ఐషు జిమ్ ట్రైనర్ శ్రీనివాస్ రెడ్డ్, జిల్లా స్థాయి అథ్లెట్స్ పాల్గొన్నారు.

## శివాలయనికి అంపిల్ ఫైర్ అందజేత



**గణపురం, మే 21 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శ్రీ సాంబమూర్తి శివాలయనికి శ్రీ శ్రీనివాస వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు వీరవేణి శ్రీనివాస్ యాదవ్ కూతురు ప్రత్యుష శ్యామ్ (నీలం) దంపతులు రూ 20 వేల రూపాయల విలువగల అంపిల్ ఫైర్ ను బుధవారం ఆలయ చైర్మన్ రాందాసు ప్రభాకర్, పురోహితులు హరిరఘు శర్మ చేతుల మీదుగా ఆలయా నికి అందజేశారు. ఈ సందర్భంగా రోహితులు పురోహితులు పూజలు నిర్వహించిన తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకటేశ్వర్లు, బొందిలి రమేష్ సింగ్, పొగాకు గోపి, వీరవేని ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.


## మహిళా అభివృద్ధి అంటే దాడులు చెయ్యడమేనా..?

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కండె రవి



**గణపురం, మే 21 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై దాడి చేసేందుకు ప్రేరేపించిన మాజీ ఎంపీటీసీ సాగర్, సంబంధిత కుటుంబ సభ్యుల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల అధ్యక్షుడు కుర్రి స్వామినాథన్ డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న ఆకుల రేణుకను వారి స్వగృహంలో బుధవారం వారు పరామర్శించారు. గొడవకు సంబంధిం చిన అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. అధికార పార్టీ అండదండలతోని చట్టం అంటే భయం లేకుండా తనపై కేసు ఉన్నదనే విషయం తెలిసి కూడా మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేయడానికి ప్రోత్సహించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించి దాడులు చేయించడానికేనా అని వారు ప్రశ్నించారు. దాడిలో గాయపడ్డ మహిళలకు న్యాయం జరిగేంత వరకు ధర్మసమాజ్ పార్టీ తోడుగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, అధికారంలో ఉన్న నాయకులు వారికి న్యాయం చేయాలని హితవు పలికారు. బాధిత మహిళలకు న్యాయం జరగని ఎడల బాధితులతో కలసి ధర్నా రాస్తారోకోలు చేస్తామన్నారు.

## అక్రమ మొరం దందా ఆపాలని వినతి



**చిట్యాల, మే 21 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలం లోని బూర్నపెల్లి గ్రామంలో గల అసైన్మెంట్ భూమి 24 ఎకరాలలోని గుట్టల్లో మొరం తరలిస్తూ అక్రమంగా కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని టిప్పర్లతో ఇష్టానుసారంగా తరలిస్తున్నారని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ వీసికే విముక్త చిరుతల పార్టీ యూత్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్ బహుజన స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు మంద సురేష్ లు సంయుక్తంగా ఆరోపించారు. ఈ అక్రమ మొరం దందాను ఆపాలని టేకుమట్ల మండల రెవెన్యూ సూపరింటెండెంట్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల పంట పొలాలలో చెరువు మట్టి పోసుకుంటారు కానీ ఎలాంటి పర్మిషన్ లేకుండా రైతుల పేర్లు చెప్పుకుంటూ ఇష్టానుసారంగా అధికార పార్టీ అండదండలతో మోరాన్ని తరలిస్తున్నారని ఆరోపించారు.తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా మండల రెవెన్యూ అధికారులు స్పందించి మొరం దంధాను ఆపాలని తరలిస్తున్న వ్యక్తులపైన రెవెన్యూ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**పినపాక, మే 21 (పీపుల్స్ డైరీ) :** ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని కొందరు నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. బుధవారం పినపాక కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండల




విద్యాశాఖ అధికారులు కొమరం నాగయ్య, జి. మంజుల, రెండు మండలాల రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, మే 21 (పీపుల్స్ డైరీ) :** బిటెక్ చదువుతున్న దళిత విద్యార్థిని కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టడమే కాకుండా మూత్రం తాగించిన నిందితులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని వారిని వెంటనే అరెస్టు చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ తో కలిసి ఆయన బుధవారం మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపం లోని ఓ కళాశాలలో జేమ్స్ అనే దళిత విద్యార్థి బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అదే కళాశాలలో చదువుతున్న యశ్వంత్ నాయుడు కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా అవమానించాడని అలా కులం పేరుతో అవమానించ వద్దని అన్నందుకు జేమ్స్ పై కక్ష పెంచుకుని యశ్వంత్ నాయుడు రౌడీ షీటర్ రూపేష్ మరో రౌడీ షీటర్ చోట బ్లేడ్ కిరణ్ జగ్గ నాని లతో కలిసి కారులో కిడ్నాప్ చేసి పిడు గుద్దులు గుద్దుతూ కులం పేరుతో దూషిస్తూ హాకీ స్టిక్స్ తో పాటు రాడ్ల దాడి చేసి కత్తి తో తలపై గాయపరిచి మానవత్వం మంట కలిపే విదంగా మూత్రం తాగించిన దుండగులను చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులపై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కావడంతోనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. దళిత విద్యార్థి అరవకుండా నోట్లో డ్రాయర్ కుక్కి దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధించిన అధికారులు తూతూ మంత్రంగా కేసు నమోదు చేయడం కాదు వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చూడాలన్నారు.





## రాజీవ్‌కు మార్కెట్ వ్యాపారుల ఘన నివాళి

**మట్టెవాడ, మే 21 (పీపుల్స్ డైరీ) :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు బుధవారం లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రెసిడెంట్ జారతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గులాం సర్వర్ మున్నాలు మాట్లాడుతూ భారతదేశ ఆరవ ప్రధానిగా దేశానికి రాజీవ్ ఎంతగానో సేవలు అందించారన్నారు. తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్ ఎన్నికల ప్రచారంలో ఉండగా ఉగ్రవాద మూకలు లిబరేషన్ టైగర్ ఆఫ్ తమిళ్ మహిళ మానవ బాంబ్ బ్లాస్టింగ్ జరపగా 1991లో మరణించగా ఆయన మరణించిన రోజును ఉగ్రవాద వ్యతిరేక దినంగా ప్రకటించారన్నారు. 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ మాట్లాడుతూ భారతదేశానికి టెక్నాలజీని కంప్యూటర్ దేశ ఆర్థిక అభివృద్ధి పారిశ్రామిక రంగంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నాయకులు, వ్యాపారులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, బాధ్యులు మల్లూరి బాబురావు, పర్శ గోపి, కర్రె వెంకన్న, నాగేశ్వరరావు, ఉగ్గె యుగంధర్, పిన్న మల్లేశం, సత్యనారాయణ, కాసర్ల రాజు, దామరకొండ కరుణాకర్, రాంప్రసాద్, కిషన్, వెంకటేశ్వర్లు, శీను, నాగరాజ్, విజయ్, హరి, తోట సుధాకర్, సీనియర్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల ఘన నివాళి..

**మట్టెవాడ, మే 21 (పీపుల్స్ డైరీ) :** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం వరంగల్ నగరంలోని ఎంజిఎం ఆసుపత్రి కూడలిలో గల స్వర్గీయ రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, తోట వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, సిటీ యూత్ అధ్యక్షులు సలీం, మాజీ కార్పొటర్లు తత్తరి లక్ష్మణ్, దామెర సర్వేశం, బిళ్ళ శ్రీకాంత్, జన్ను అరుణ్, జన్ను రవి, తాడిశెట్టి విద్యాసాగర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, నాయకులు కరాటే ప్రభాకర్, చాగంటి శ్రీనివాస్, బొలుగొడ్డు శ్రీనివాస్, జంజిరాల వేణు, ఎండీ.ఇమ్రాన్, భైరబోయిన చంద్రమౌళి, సందెల దామోదర్, తిరుపతి, ఆరెల్లి రవి, సేవాదల్ రాంసింగ్, మోహన్, జన్ను వేణు, బూర నటరాజ్, బాలరాజు, మార్త ఆంజనేయులు, ప్రభాకర్, ఈగ శంకర్, వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఎంజిఎం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**మట్టెవాడ, మే 21 (పీపుల్స్ డైరీ) :** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకొని కొండా దంపతుల ఆదేశం మేరకు వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలోని మెడికల్ వార్డులో, అన్ని వార్డుల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, స్థానిక కార్పొరేటర్ తేజస్వి శిరీష్, సకినాల రజనీకాంత్ ల చేతుల మీదుగా పేద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, భారతదేశంలో ప్రతి పల్లెకు, ప్రతి పట్టణానికి అందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని అన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను వారు కన్న కలలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని నవీన్ రాజ్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్, మడిపల్లి కృష్ణ, భాషపాక సదానందం, కత్తెరశాల వేణుగోపాల్, జారతి రమేష్, మహమ్మద్ వసీం, మోసిన్, మహమ్మద్ యాకూబ్ పాషా, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం



**చిట్యాల, మే 21(పీపుల్స్ డైరీ) :** రాజీవ్ గాంధీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునిక దృష్టి కలిగిన భారత ప్రధానిగా టెక్నాలజీ యువతపై దృష్టి సారించి దేశాన్ని ఆధునిక రంగంలోకి నడిపించారని తెలిపారు. ఆయన సామాన్య వ్యక్తి నుండి మహానాయకుడుగా ఎదిగిన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకము అన్నారు. రాజీవ్ గాంధీ పేరిట స్థాపించబడిన రాజీవ్ గాంధీ ఫౌండేషన్ నేటికీ విద్య ఆరోగ్యం సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. ఆయన విధానాలు దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు చిట్యాల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ . సీనియర్ నాయకులు సరిగోమ్ముల సదయ్య చిలుముల రాజమౌళి బుర్ర మల్లేష్ గుర్రపు తిరుపతి బుర్ర కరుణాకర్ ఆరేపల్లి నరసింహారాములు శనిగరపు మొగిలి గుర్రపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## దార్శనికుడు రాజీవ్‌గాంధీ

**శాయంపేట, మే 21 (పీపుల్స్ డైరీ) :** దేశంలో సాంకేతిక విప్లవానికి , కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. అతిపిన్న వయసులోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించి, దేశ భవిష్యత్తుకు నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయన్నారు. యువతలో



శక్తివంతమైన మార్పును కోరుకున్నారని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శానం కుమారస్వామి, మారపెల్లి కట్టయ్య, రమేష్, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, రంగుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు రాజీవ్ గాంధీ..

**కరకగూడెం, మే 21 (పీపుల్స్ డైరీ) :** మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయకులు పోలేబోయిన తిరుపతయ్య , సీనియర్ నాయకులు యర్ర సురేష్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు మండల నాయకులు యర్ర సురేష్ , పోలేబోయిన రుక్నారావు , బరపటి వెంకన్న , జట్ల సత్యం , కరకపల్లి నాగేష్ , దంచనాల రాజేంద్రప్రసాద్ , సుర సంతోష్ ,రాము కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పండితాపురంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

**కామేపల్లి, మే 21 (పీపుల్స్ డైరీ) :** భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు, మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఎల్లయ్య, బండి ఉపేందర్, ధరావత్ లాలు, ధరావత్ రవి, బాదావత్ బాబురావు, మేకల సాయి, నాగేంద్రబాబు, రాజేష్, తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక పితామహుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ

**కారేపల్లి, మే 21 (పీపుల్స్ డైరీ) :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి, కారేపల్లి మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ...శాస్త్ర సాంకేతికలను భారతదేశానికి పరిచయం చేసిన ఆద్యుడిగా, భారతరత్న రాజీవ్ గాంధీ భారతదేశ చరిత్ర పుటలో నిలిచిపోతారని వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా ఎప్పుడు సమాజ సేవలో ముందు ఉంటాయని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి గ్రామ అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, గూగులోత్ భీముడు, అడ్డగోడ ఐలయ్య, ఎండి హనీఫ్, ధరావత్ వినోద్ నాయక్, ఈసాల ఛాయాదేవి, రూపల నాయక్, షఫీ, గుగులోత్ హర్ష నాయక్, తాడ్వాయి రాములు, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి కొమురయ్య



**మొగుళ్లపల్లి, మే 21 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బుధవారం రోజున మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల నాయకులు బండారి కొమురయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బండారి కొమురయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు, నవభారత నిర్మాణ సృష్టికర్త, దేశానికి దిశానిర్దేశం చూపిన మార్గదర్శకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భారతదేశ ప్రధాన మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు అభివృద్ధి గురించి గుర్తు చేశారు. దేశానికి సాంకేతికతను తీసుకోవచ్చింది సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని. దేశంలో బీదరికాన్ని పారదోలి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేమని కొనియాడాడు.

## ‘దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార రాజీవ్ గాంధీ

**ఆత్మకూర్, మే 21 (పీపుల్స్ డైరీ) :** భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార అనమ



సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటి పై తెలిపిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిగూడెంలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**వేములపల్లి, మే 21 (పీపుల్స్ డైరీ) :** వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఘనంగా మాజీ ప్రధాని అపర మేధావి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా



ఎలికట్టి మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎలికట్టి మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తన సొంత ఖర్చుతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. అన్నదాత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎలికట్టి మోహన్ రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఈ వర్ధంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అన్నా, రాజీవ్ గాంధీ అన్న ఆయనకు చాలా ప్రేమ అని ఆయన తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## రాజీవ్‌గాంధీ ఎప్పటికీ చిరస్మరణీయుడే

**కూకట్‌పల్లి, మే 21 (పీపుల్స్ డైరీ) :** దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి.. ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా,కెపిహెచ్ బి కాలనీ లోని రాజీవ్ సర్కిల్ దగ్గర, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,ఏ ఎం సి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, సంజీవ్ రావు,మేకల మైకేల్, కొండల్ రెడ్డి,తూము సంతోష్, అరవింద్ రెడ్డి,ఏ ఎం సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణింద్ర, సుధాకర్ రెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గంధం ఏసు రాజు,సప్పిడి భాస్కర్,నర్సింహా యాదవ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా అధ్యక్షురాళ్లు పొన్నం రజిత,మారుతీ, భారతమ్మ,జోజమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి,బండి సుధా,మధు మోహన్,అనిల్ యాదవ్, పొడుగు అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఏటూరునాగారం,మే 21 (పీపుల్స్ డైరీ)** స్వర్గీయ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేకరంగాల్లో అభివృద్ధిచేసిన ధ్రువతార, ఐటీరంగానికి పునాదులు వేసిన దూరదర్శి, మహనీయుడు రాజీవ్ గాంధీ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లాఅధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్నా మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.ఇ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీజడ్పీటీసీ నామకరం చంద్‌గాంధీ, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ చెన్నూరు బాలరాజు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతీయ రాజనీతిజ్ఞుడు మరియు పైలట్, అతను1984 నుండి1989 వరకు భారతదేశ ప్రధాన మంత్రిగా పనిచేశాడు. తనతల్లి, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తర్వాత ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించి 40 సంవత్సరాల వయసులో అతిపిన్న వయస్కుడైన భారత ప్రధానమంత్రి అయ్యాడు. 1989 ఎన్నికల్లో ఆయన ఓడిపోయే వరకు ఆయన సేవలందించారు, ఆపై డిసెంబర్ 1990లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా పదవికి రాజీనామా చేశారు, తన హత్యకు ఆరు నెలల ముందు రాజీనామా చేశారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులువేసిన దూరదర్శి, భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నత వ్యక్తి భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామనాయకులు, యువజననాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,అన్నిఅనుబంధ సంఘాలనాయకులు,మహిళానాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్‌పై తప్పుడు ప్రచారం మానుకోండి



**కట్టం ఎర్రప్ప, సొసైటీ వైస్ చైర్మన్**

- తెలంగాణ ఆయిల్ ఫామ్ మంచి మొక్కలనే పంపిణీ చేస్తుంది..

కొయ్యల అచ్యుతరావు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్

- ప్రైవేటు సంస్థల చెప్పుడు మాటలు వినకండి : ఆళ్ల జంగం మాజీ సర్పంచ్
- ప్రతిష్టాత్మక సంస్థగా ఆయిల్ ఫామ్ రంగంలో కీలక పాత్ర పోషిస్తుంది

**దమ్మపేట మే21( పీపుల్స్ డైరీ) :** ఆయిల్ ఫామ్ రైతుల్ని వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తూ సాగు ప్రక్రియలో మార్గ నిర్దేశం నాణ్యమైన మొలకల పంపిణీ సబ్సిడీతో తాజా పండ్ల గుత్తులకు మార్కెట్ లింకేజీని కల్పించడం రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరించాలని లక్ష్యంతో రైతులకు అత్యధిక ధరలు ప్రోత్సాహాలు సబ్సిడీలు అందిస్తుంది తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆయిల్‌ఫామ్ నెలల్లో నూనె శాతం 19.42శాతం సాధించింది దీని ప్రభావంవల్ల రైతులకు అత్యధిక ఆయిల్‌ఫామ్ గెలకు ధర పలికింది .రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రితుమ్మలనాగేశ్వరరావు కేంద్రంతో పలుమార్లు మాట్లాడి నందుకు ఆయిల్ ఫామ్ మద్దతు ధర ప్రస్తుతం 21 వేలకు చేరింది ఇది దేశంలోనే అగ్రస్థానం వచ్చింది ఇది రైతు జీవన ప్రమాణాన్ని పెంచడంలో గణనీయమైన పాత్ర పోషించింది అయితే ఈ విజయానికి వ్యతిరేకంగా కొన్ని ప్రైవేటు కంపెనీలు తక్కువ ఆయిల్ ఫామ్ గెలలు నూనె శాతం ఓఐఆర్‌తో తక్కువ ధర చెల్లింపు కోసం తప్పుడు ప్రచారాన్ని వ్యాపింప చేస్తున్నారని ఇది సంస్థ ఖ్యాతిని దిగజార్చడమే కాకుండా నిబద్ధత కలిగిన చిన్న సన్న కారు రైతులను నిరుత్సాహ పరుస్తుందని దమ్మపేట ఆయిల్ ఫామ్ రైతులు సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప మాజీ సర్పంచ్ ఆళ్ళ జంగం ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు పేర్కొన్నారు ప్రత్యేకంగా గిరిజన గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ప్రత్యక్ష లాభాలు అందిస్తుందని. దమ్మపేట రైతులు తెలియజేశారు మా తోటల్లో కూడా కొన్ని పోతు మొక్కలు సహజంగా ఉంటాయి కానీ గత30 ఏళ్లుగా .థాయిలాండ్. ఇండోనేషియా.మలేషియా.వంటి దేశాలనుండి నమ్మకమైన సరఫరా దారుల నుంచి మొలకలు దిగుమతి చేస్తుంది .దిగుమతి ఈ ప్రక్రియను భారత ప్రభుత్వం వ్యవసాయ శాఖలోని ఎగ్జిమ్ కమిటీ ప్లాంట్ క్వారం టైన్ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెదవేగి లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పామ్ ఆయిల్ రీసెర్చ్ సెంటర్( ఐఐఓపిఆర్) కేంద్రంలో పర్యవేక్షిస్తున్నారు ఈకేంద్రంలో ఆయిల్ఫామ్ విత్తనాలపై ప్రయోగాలు చెద్దా కమిటీ నివేదిక 2006 సిఫార్సుల ప్రకారం నిర్వహించారు ఆయిల్‌ఫామ్ నర్సరీలు ప్రభుత్వ ప్రామాణిక ఆపరేటింగ్ విధానం మేరకు నిర్వహిస్తూ అధికారుల పరిశీలన అనంతరం 12 నెలల తర్వాత విడుదల ఆర్డర్ ద్వారా రైతులకు ఆరోగ్యకరమైన మొలకలు పంపిణీ చేస్తుంది నాణ్యత ప్రమాణాలు లేని మొలకలను తొలగిస్తూ ఆరోగ్యకరమైన మొలకలే పంపిణీ చేస్తుంది రైతులకు 2018 19 లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7069 మంది రైతులు 34వేల 720 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ పంటను పండిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో పామాయిల్ సాగు పెరిగింది జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫామ్ ఆయిల్ పంటను కొన్ని దశాబ్దాల కిందనే స్వయంగా సాగు చేస్తున్న విషయం తెలిసింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఆయిల్ పంటకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్ గా రాష్ట్రంలో ఏ జిల్లాకి వెళ్లిన రైతులను ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ప్రచారం చేస్తున్నారు దీనికి అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కంకణం కట్టుకున్నారు దమ్మపేట మండలంలో ఒకరిద్దరు రైతులు పది పదిహేను.పోతు మొక్కలు చూపించినప్పటికీ సహజంగా ఒక ఎకరానికి ఐదు పది మొక్కలు పోతు మొక్కలు ప్రతి చేలో ఉండటం సహజమని గిరిజన రైతులైనటు వంటి సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వైస్ కోయ్యల అచ్యుతరావు తెలియజేశారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా అవకాశం కల్పించండి..



**జమ్మికుంట మే 21(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అబ్జర్వర్లు నమ్మిండ్ల శ్రీనివాస్ రఘునాథ్ రెడ్డి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు తన ప్రొఫైల్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు జమ్మికుంట మండల కాంగ్రెస్ కమిటీఅధ్యక్షునిగా తనకుఅవకాశం కల్పించాల్సింది గా మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు కోరారు జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన్ గార్డెన్స్ లో మంగళవారం రోజున జరిగిన స్థానిక సంస్థల సన్నాహ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ రఘునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు తన ప్రొఫైల్ అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి సీఎల్పీ నేత దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పాత కమలాపూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకి తను వాల్ పెయింటింగ్స్,బ్యానర్ రైటింగ్‌ల ద్వారా సేవలు అంద జేశానని అలాగే తను అప్పటి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వంశీచందర్ రెడ్డి ఉన్న టైంలో జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా మరియు అప్పటి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్‌కుమార్‌యాదవ్ ఉన్న టైంలో హుజురా బాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా యువజన కాంగ్రెస్ ద్వారా అనేక పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేయడం జరిగింది ఇప్పటికీ తనకు ఏపదవి లేకున్నా పత్రిక ప్రకటనల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతిపక్షపార్టీ అయినా బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడంలో తను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కోసం మరియు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకు వెళుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా అంబాల రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట మండల ఆర్తి మరియు దాడువాయి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొనగంటి శారద మల్లయ్య జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి జమ్మికుంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరమనేని పరుశురాం రావు కాంగ్రెస్ కమిటీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ కాంగ్రెస్‌పార్టీ మహిళఅధ్యక్షురాలు తోటస్వప్న సీనియర్‌నా యకులు గూడెపు సారంగపాణి మొలుగూరి సదయ్య జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకమల్లఅశోక్ చెరుకుసంపత్ వానరాశి జానురా సపల్లిసదానందంరాసపల్లిబంగారిరాజ్ పాల్గొన్నారు.

# దేశం కోసం ఎనలేని సేవలు చేసిన వ్యక్తి
# రాజీవ్ గాంధీ: ప్రణవ్

- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి...- ఆయన సేవలు గుర్తు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు
- ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్



**హుజురాబాద్ మే 21 (పీపుల్స్ డైరీ) :** దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపోక్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు ప్రణవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి,కిరణ్, హుజురాబాద్ టౌన్, మండల మహిళా అధ్యక్షురాలు పుల్లరాధ,పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి, డైరెక్టర్లు,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్, డైరెక్టర్లు,మాజీ మున్సిపల్‌చైర్మన్ విజయ్, చెల్పూర్‌మాజీసర్పంచ్ మహేందర్,కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు సొల్లు బాబు, దశరథం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి



**ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి**

**రోడ్డు నియమాలు తప్పకుండా ప్రతి ఒక్కరు ఆచరించాలి**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసరి మధుకర్ రావు**


**హుజురాబాద్,మే 21 (పీపుల్స్ డైరీ)** పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా, వరంగల్ పెట్రోల్ పంపు చౌరస్తా, డిపో క్రాస్ రోడ్, కరీంనగర్ రోడ్డు లోని సైదాపూర్ రోడ్డు చౌరస్తా, జమ్మికుంట రోడ్డు ప్రభుత్వ హస్పిటల్ దగ్గర, ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లు ఏర్పాటు చేయాలని 30 వ వార్డుబి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు కోరారు. హుజురాబాద్ పట్టణంలో ఈ కూడళ్ల వద్ద ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎప్పుడు అధిక రద్దీతో ఉంటుందని, ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక్కొక్కసారి వాహన దారులు మృత్యువాత పడుతున్నారని ఆయన తెలిపారు. ఈరోజు అనగా బుధవారం నాడు జమ్మికుంట రోడ్డు అంబేద్కర్ చౌరస్తా వద్ద కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రవణ్ కుమార్ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి కరీంనగర్ నుండి వరంగల్ వస్తున్న క్రమంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బైక్ పై వస్తున్న వ్యక్తిని టిప్పర్ లారీ ఢీకొట్టడంతో శ్రవణ్ కుమార్ అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. అలాగే గత కొన్ని నెలల క్రితం కరీంనగర్ రోడ్ సైదాపూర్ క్రాస్ రోడ్డువద్ద రాత్రి వైద్య శాఖలో పనిచేసే రమేష్ అనే అతడు కారు యాక్సిడెంట్ ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగింది, తెల్లవారుజామున ఉదయం 6 గంటల ప్రాంతంలో హుజరాబాద్ మున్సిపల్ మహిళ కార్మికురాలును కారు అదుపు తప్పి ఢీకొనడంతో ఆ మున్సిపల్‌కార్మికురాలు అక్కడికక్కడే మరణించినది. గత రెండు సంవత్సరాల క్రితం అంబేద్కర్ చౌరస్తా వద్ద భాగ్యోదయ స్వీట్ హౌస్ యజమాని రోడ్డు యాక్సిడెంట్ అయి తీవ్ర గాయాలతో హాస్పిటల్లో మరణించినాడు.జూన్ మొదటి వారంలో కాలేజీలు, పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి. దీనితో ఈ చౌరస్తాల వద్ద కాలేజీ,పాఠశాలవ్యాన్లు బిజీగా తిరగనున్నాయి. బస్టాండ్ లో బస్సులు లోపటికి వెళ్లే క్రమంలో జమ్మికుంట రోడ్డు సైడ్ ఆటో స్టాండ్ ఉండడం ద్వారా ఆటోలు అక్కడ నిలపడంతో కరీంనగర్ నుండి వచ్చే వాహనాలకు, వాహనదారులకు చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది. రాత్రిపూట కరీంనగర్ రోడ్డు హైవే నుండి వరంగల్ రోడ్డుకు వెళ్లే హెవీ వెహికిల్స్ బండలను తీసుకెళుతున్న క్రమంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మూలమలుపు తిరిగే క్రమంలో చాలా ఇబ్బందులు వాహనదారులు గురికావాల్సి వస్తున్నది. కాబట్టి హుజరాబాద్ పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని కేసరి మధుకర్ రావు సంబంధిత జిల్లా అధికారులను, రోడ్డు, రవాణా శాఖ, ఆర్ అండ్ బి,పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులను కోరారు.

# వక్ఫ్ బోర్డ్ ఖబ్రాస్థాన్ స్థలాన్ని ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు



**హుస్నాబాద్, మే 21, (పీపుల్స్ డైరీ)** హుస్నాబాద్ పట్టణంలోని రామవరం రోడ్‌లోని ఆలంగిర్ మజీద్ లో జామా మజీద్ ఖాబ్రాస్థాన్ కమిటీ సభ్యులు ఖబ్రాస్థాన్ స్థలం అన్యాక్రాంతం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ ఖాబ్రాస్థాన్ కి సంబంధించిన వక్ఫ్ బోర్డు భూమి సర్వేనెంబర్ 261లో ఐదు ఎకరాల 36 గుంటల భూమిలో 17 కుటుంబాలు కొన్ని సంవత్సరాల క్రితం నివాసం ఏర్పరచుకొని ఉండడానికి మాత్రమే ఇల్లు కట్టుకొని నివాసం ఉండడానికి మాత్రమే అప్పటి ముస్లిం పెద్దలు అనుమతి ఇచ్చారని కానీ ఎలాంటి అమ్మడంగానీ కొనడంగాని వీలులేదన్నారు.ఎవరైనా అమ్మితే వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని సభ్యులు తెలిపారు. కానీ ఇందులో కొందరు ఇండ్లు అమ్ముతున్నారని కమిటీ దృష్టికి వచ్చినందున అడ్డుకోవడం జరిగిందని అన్నారు. ఖాబ్రాస్థాన్ కి సంబంధించిన స్థలం అయినటువంటి వక్ఫ్ బోర్డు స్థలంలో ఎవరైనా కొనడం చేస్తే వక్ఫ్ బోర్డు కు అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఇట్టి స్థలాలను స్వాధీన పరుచుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జామా మజీద్, అలంగిర్ మజీద్, ఖాబ్రస్థాన్ కమిటీ సభ్యులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ పాషా, ఎండి అయూబ్, మాజీ ఎంపిటిసి ఎండి హసన్, మహమ్మద్ అఫ్జల్ మహమ్మద్ ఖుద్రత్ , మహమ్మద్ ఫసియుద్దీన్, ఎండి షబ్బీర్, ఎండి ముంతాజ్ సయ్యద్ ఇంతియాజ్, మొహమ్మద్ తాజ్ పాషా, ఎండి దస్తగిరి, మదీనా అజీమ్ పాషా, జహంగీర్, సయ్యద్ నబి, సయ్యద్ బాషా, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# శంకరపట్నంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**పీపుల్స్ డైరీ‌శంకరపట్నం:21** శంకరపట్నంమండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం స్వర్గీయ, మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బస్వయ్య మాట్లాడుతూ.. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు.నేటి యువత రాజీవ్‌గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపుతిరుపతి, బీసీసెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,మాజీ ఉప సర్పంచ్ లు వెంగళ శ్రీనివాస్,అడితం కుమార్, నాయకులు గొట్టె మధు,సంపత్,శ్రీనివాస్ రెడ్డి,బొంతల శ్రీనివాస్, చల్లా రాజ్ కుమార్,బోగ అరుణ్,సల్మాన్ పాల్గొన్నారు.

# జమ్మికుంటలో రాజీవ్ గాంధీ వర్ధంతి

## పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్



**జమ్మికుంట మే 21( పీపుల్స్ డైరీ)** మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణ నియమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరీ రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఆరవ ప్రధాన మంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్న వయస్కుడు అని తెలిపారు.శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మృతి చెందాడని అతని వర్ధంతి రోజైన మే 21 నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న పిడుగు భాగ్యక్క ముద్దమల్ల రవి మంద అశోక్ యోజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్ పోతుల శ్రీనివాస్ ఎండి సజ్జు పర్లపల్లి నాగరాజు మైస మహేందర్ చిలువేరు రాజమౌళి తిరుపతి శ్రీనివాస్ ఆడెపు కిరణ్ దొడ్డే నవీన్ రాజ్ కుమార్ అశోక్ కలీం అనిల్ సుధాకర్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పుష్కరాలలో సతి సమేతంగా పూజలు నిర్వహించిన మాజీ ఎంపీటీసీ



**సైదాపూర్ మే 21 ( పీపుల్స్ డైరీ)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి మాజీ ఎంపీటీసీ దంపతులు మట్టెల రవీందర్ మమత దంపతులు బుధవారం రోజున కాళేశ్వరం ముక్తేశ్వర పుష్కరాలలో భాగంగా కుటుంబ సమేతంగా గంగా నదికి ప్రత్యేక పూజలు త్రివేణి సంఘంలో స్థానమాచరించడం ప్రత్యేకమైనదని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఈరోజు కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కరములలో కుటుంబ సమేతంగా ముక్తేశ్వర కాళేశ్వరం దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనుభూతిని కలిగించిందని మాజీ ఎంపీటీసీ సభ్యులు మట్టెల రవీందర్ ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమంలో కుటుంబ సమేతంతో పాటు గ్రామస్తులు తోపాటు కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ప్రత్యేక అనుభూతిని కలిగించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు..

## ఇరుముడితో కొండగట్టుకు బయలుదేరిన స్వాములు



**ఏటూరునాగారం,మే21(పీపుల్స్‌డైరీ)** మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం లో బుధవారం రామాలయం కమిటీ ఆద్వర్యంలో అంజన్న స్వాములకు ఇరుముడి దారణ చేసి కొండగట్టుకు, భద్రాచలంకు సుమారు వందమంది ఆంజనేయ స్వామి మాలదారులు, రామాలయంలో ఆంజనేయస్వామి జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే శరణు ఘోషతో పెద్దఎత్తున ఆంజనేయస్వామి మాలదారులు కుటుంబ సభ్యులు రాగా రామాలయం అయ్యగారు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు స్వాములకు ఇరుముడి కట్టి నియమ నిబంధనలను వివరించారు, ఆంజనేయ స్వామి గురు స్వాములు గుడుంబా రమేష్‌స్వామి, చర్ల సాంబయ్య స్వామి, సంతోష్ స్వామి, అంజన్న స్వాములు, రామాలయం ఆలయ కమిటీ అధ్యక్షుడు అలవాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఒక పండగ వాతావరణం జాతర లాగా నెలకొంది.

# అలుగునూర్ సిఓఇ బాలుర గురుకులాన్ని వేరే ప్రాంతానికి తరలించొద్దు

### ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీలు

**జమ్మికుంట మే 21(పీపుల్స్ డైరీ)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ గేటు ఎదురుగా తిమ్మాపూర్ మండలం లోని అలుగునూర్ సి ఓ ఇ బాలుర గురుకులాన్ని వేరే ప్రాంతానికి తరలించవద్దని, ఉత్తమ విద్యను దూరం చేసే కుట్రను ప్రభుత్వం మానుకోవాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, టిజిపిఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మధు లు మాట్లాడుతూ అలుగునూర్ సి ఓ ఇ బాలుర హాస్టల్ ని వేరే ప్రాంతానికి తరలించవద్దని, విద్యార్థులకు ఉత్తమ విద్యను దూరం చేసే కుట్రను మానుకోవాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉత్తర తెలంగాణలో బెస్ట్ సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్‌గా అలుగునూర్‌లోని విద్యాలయం రూపుదిద్దుకున్నది, గతంలో విద్యార్థులు సాధించిన మార్కులే స్పష్టంగా కనిపిస్తుంది, అట్లాంటి సి ఓ ఇ బాలుర గురుకులాన్ని వేరే ప్రాంతానికి తరలించడం అనేది విద్యార్థులని చదువులకు దూరం చేసే కుట్రగా ప్రత్యక్షంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేవలం ఐదుప్రదేశాల్లో ప్రైమ్ కళాశాలలుగా నడుస్తున్నది. రంగారెడ్డి జిల్లా లోని గౌలిదోడ్డి, కరీంనగర్ జిల్లా లోని అలుగునూర్ రెండు మంచి ర్యాంకులతో ఉత్తమ ఫలితాలతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నవి వాటిని జనరల్ కళాశాలలుగా మార్చవద్దు అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో 2006లో సెంటర్ ఆఫ్ఎక్సెన్స్‌లోని ప్రారంభించాడు. వాటి మంచి ప్రమాణలతో కూడిన విద్య నీట్, ఎంసెట్‌లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అందించే విధంగా సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్‌లో ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ లకు ప్రత్యేక జీవో ని జారీ చేసి బాలురకు 70 శాతం బాలికలకు30శాతంగతంలో కేటాయించింది. కానీ బాలురకు 50 శాతం బాలికలకు 50 శాతం ఇప్పటి వరకు నడిపించారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థను విద్యారంగానికి వ్యతిరేకంగా కేటాయించిన సీట్లను పూర్తిగా అమ్మాయిలకు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది దానిని ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు, టిజిపిఏ తల్లి తండ్రుల సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే కో-ఎడ్యుకేషన్ విద్యలో విద్యార్థులు మంచి ప్రతిభతో వారు ర్యాంకులు సాధిస్తున్నారు. వారి ప్రతిభను చాటుతూ గొప్ప స్థాయిలో ఎదుగుతున్నారు.అట్లాంటి తరుణంలో బాలురలకు ఉత్తమ విద్యని దూరం చేసే కుట్రనే స్పష్టంగా ప్రస్తుతం చేస్తున్నట్టు కనిపిస్తుంది. యధావిధిగా సిఓఇని తరలించకుండా అల్గునూరులోనే నడిపించాలి. ప్రత్యేక వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. జిల్లా ఎమ్మెల్యేలు దీనిపైన ఏమాత్రం కూడా స్పందించకుండా విద్యార్థులను విద్యారంగాన్ని వెన్నుపోటు పొడిచే విధంగా కనబడుతుంది. రాజకీయ బిక్ష పెట్టిన కరీంనగర్ ని ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ విస్మరిస్తున్నారు. కరీంనగర్ రావాల్సిన ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్‌కు తరలించుకున్నాడు అదే విధంగా సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్‌లో కూడా అట్లాంటి ప్రయత్నాలు చేయడం చాలా బాధాకరం అని వారన్నారు. అదే విధంగా




దీనిపైన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కరీంనగర్‌జిల్లా వ్యాప్తంగా ఉన్నఎమ్మెల్యేలు అందరు స్పందించాలి. బాలురు విద్యార్థులకు దూరం చేసే కుట్రను ప్రభుత్వం మానుకోవాలి. విద్యార్థులకు తీవ్రని నష్టం చేయకూడదు యధావిధిగా బాలుర గురుకులాన్ని అక్కడే కొనసాగించాలి. బైపిసి కోర్సుని తీసివేస్తా అని సూచనలు చేస్తున్న ప్రభుత్వం అట్లాంటి చర్యలు చేయకుండా కోర్సులను కొనసాగించాలి విద్యార్థులకు ఆన్లైన్ అడ్మిషన్లను ఆపివేసి వాటిని సవరించి బాలురులకు, బాలికలకు అడ్మిషన్లు తీసుకోవాలని ఈ సందర్భంగా వారుకోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ సాగర్, నాయకులు వరుణ్, సందేశ్, సన్నీ, శివకుమార్, ఏఐఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు కసిరెడ్డి సందీప్, వినయ్, సాయి మరియు పేరెంట్స్ బోయిని సది, చిప్పకుర్తి వెంకట్ స్వామి, కునమల్లకమలాకర్,గాజులనర్సయ్య, పల్లె సుధాకర్, కట్కంఆనంద్, కోటస్వరూప,విద్యార్థిగాజుల సాయిరాజ్, కట్కంవిశాల్,పల్లెలక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## రాయపర్తిలో రాజీవ్ గాంధీ వర్ధంతి....



**రాయపర్తి,మే21(పీపుల్స్‌డైరీ)** మండల కేంద్రంలోనికాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. భారత దేశ ఐటీ రంగానికి ఆద్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ 'శ్రీ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా. మహనీయుడీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించీన కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశాన్ని అనేకరంగాల్లో అభివృద్ధిచేసిన ధృవతార ఐటీరంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు,మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తలిపారు. ఈ కార్యక్రమంలో..బ్లాక్ అధ్యక్షుడు హమ్యనాయక్,మాచర్లప్రభాకర్‌రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్‌గౌడ్,గారే బిక్షపతి పాలవంచ కోటేశ్వర్ పీరని ప్రవీణ్ కందుకూరి రవి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సభ



**గోవిందరావుపేట,మే 21( పీపుల్స్ డైరీ)** దివంగత దేశ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సభను గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి జరిగింది, ప్రధమంగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు వెంకటకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశా నికి సాంకేతిక రంగాన్ని పరిచయం చేసిన రాధమ్మ వ్యక్తి వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు, రాజీవ్ గాంధీ ప్రాణానికి ముప్పు ఉందని తెలిసినా కూడా ప్రాణం కంటే దేశం ముఖ్యమని దేశ ప్రజల కోసం ఎనలేని సేవలు చేసి దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందని అన్నారు, అంతటితో ఆగకుండా ఆయన కుటుంబ సభ్యులు కూడా దేశ ప్రజలను ఏకతాటిపై నడిపేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు యువజన నాయకులు, మహిళా సంఘం నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట మే 21 (పీపుల్స్ డైరీ)** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తదనంతరం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులను కలిశారు. అందులో భాగంగా జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్, హుజురాబాద్ మండలాల మరియు జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల సంభందించిన 72 మంది లబ్ధిదారులకు 15 లక్షల 69 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం సేవలు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ



ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.. ఆయన సేవలు గుర్తు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**సైదాపూర్ మే 21(పీపుల్స్ డైరీ)** దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా సైదాపూర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటేఅది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు. దేశంలోని పరిశ్రమలకు రాయితీలనుకల్పించి అనేకసంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్తతిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజకుమార్ మార్కెట్ డైరెక్టర్ చోటేమియా సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్‌యూత్ అధ్యక్షులు వేముల సాయికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి గడ్డం శేఖర్ కోలే అశోక్ భాష వేణి సంపత్ అంబాల ప్రేమ్ కుమార్ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.


## కుంభమేళను తలపించిన గ్రామ దేవతల జలభిషేకాలు

### జలభిషేకానికి జాతర వలె కదలిన మహిళా భక్తులు



**వీణవంక,మే21(పీపుల్స్ డైరీ)** మండల కేంద్రంలో బుధవారం బీరన్న ఉత్సవాలు గ్రామ దేవతలకు జలాభిషేకాలతో ప్రారంభమయ్యాయి. వీణవంక గ్రామంలో జరుగుతు న్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజున గ్రామ దేవతలకు ఒగ్గు పూజార్ల సమక్షంలో గ్రామ దేవతలకు పాలు, నెయ్యి తో కూడిన జలాభిషేకాన్ని గొల్ల, కురుమ కుల బాంధవులు ప్రతి ఇంటి నుండి నిండు నీటిబిందెలను అలంకరించుకొని, పాలు, నెయ్యి, నీటిని తీసుకొని గ్రామంలోని గ్రామ దేవతలైన బీరన్న, పోచమ్మ, శివాలయం, వెంకటేశ్వర స్వామి, హనుమాన్ టెంపుల్, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి, మాదేలయ్య, సమ్మక్క-సారలమ్మ, పెద్దమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి ఆలయాలలో ధ్వజ స్తంభాలకు ఒగ్గు పూజల సమక్షంలో ప్రత్యేక పూజలు జరుపుతూ, గొల్ల కురుమ కుల బాంధవులు, మహిళలు జలభిషేకాన్ని కుంభమేళాగా జరిపారు. ఈ జలభిషేకంలో మహిళలు నిండు బిందెలతో గ్రామం పురవీధుల గుండా బయలుదేరి, ప్రతిఆలయంలో జలాభిషేకాన్ని కన్నులపండుగగా జరిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ కుల బాంధవులు,కుల పెద్దలు, ఒగ్గు పూజారులు, కుల బాంధవులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ఈనెల 23న సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశం




**గోవిందరావుపేట,మే21(పీపుల్స్‌డైరీ)** ఈనెల 23న సిపిఎంపార్టీ మండలస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు, బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగినజోనల్ సమావేశానికి గొంది రాజేష్ అధ్యక్షతన జరిగింది, జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సోమమల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 23న జరిగే మండల స్థాయి సమావేశానికి మండల పరిధిలోనిసిపిఎం మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో మండలంలో నెలకొన్న ఆర్థికరాజకీయ సామాజిక అంశాలపై చర్చించడం జరుగుతుందనితెలిపారు, సమావేశానికి సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరుకానున్నట్లు వివరించారు కార్యక్రమంలో నాయకులు పొదిళ్ల చిట్టిబాబు తీగల ఆగిరెడ్డి పాల్గొన్నారు.

## మా కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం

**అక్కన్నపేట,మే 21( పీపుల్స్ డైరీ) :**

తలాపున గోదారి గలగల పారుతున్నా
తనువంతా ఎడారై ఎండిన శాపానికి
విమోచనం కాళేశ్వరం!
తెలంగాణ తెర్లై పోతే సంకలు
గుద్దుకుందామని చూసిన వంకరబుద్ధిగాళ్లకు
ఈర్ష్య అసూయ పుట్టించి.. కన్నుకుట్టించిన
మా వరప్రదాయిని కాళేశ్వరం!
గోదావరిలో తెలంగాణ వాటా
ప్రతి నీటి చుక్కని
ఒడిసిపట్టే నైపుణ్యమే కాళేశ్వరం!
సముద్ర మట్టానికి ఎత్తున ఉన్న
మా చేను చెలకలను నదీ జలాలతో
తడపటానికి చేసిన భగీరథ యజ్ఞమే
కాళేశ్వరం..!
దగాపడ్డ నేల దశాబ్దాలుగా జరిపిన
గోదారి జలాల సాధన
పోరాటాలకు సమాధానం కాళేశ్వరం!
శిథిల శివాలయంగా పాడుబడిపోయిన
శ్రీరామ్ సాగర్ కు పునరుజ్జీవమిచ్చిన
పుణ్య వరం కాళేశ్వరం!
నీళ్లు రాక..ఒట్టిపోయిన నిజాంసాగర్ కు
నిండుకుండలా మార్చే అండ దండ కాళేశ్వరం!
నెత్తురు పారిన మానేరు లో
ఏడాది పొడవునా నీళ్లు పారించే
సజీవ జలధార కాళేశ్వరం!
మండుటెండల్లో చెరువులను మత్తళ్లు
దూకించిన మహత్యం కాళేశ్వరం!
మా తపనకు..ఆలోచనకు ..అన్వేషణకు
జలదౌత్యానికి... నిదర్శనం కాళేశ్వరం..!
ఆకలి కేకల నేలను దేశానికి అన్నపూర్ణగా
మార్చిన అక్షయ పాత్ర కాళేశ్వరం!
నదుల అనుసంధానం నయా నాటకం తో
గోదావరి జలాలను కొల్లగొట్టే కుట్రలకు
కాళేశ్వరం బలైపోతుంటే చూస్తూ ఊకుందామా?







## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

**తల్లిదండ్రులను వేడుకున్న బాలల హక్కుల ప్రజా వేదిక**
**రాష్ట్ర అధ్యక్షుడు లి సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ నేత**

**హుస్నాబాద్,మే 21,( పీపుల్స్ డైరీ):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ నేత విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించే సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని వేడుకున్నారు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు కోరారు గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని విద్యార్థులను చేర్పించాలని ఆయన వేడుకున్నారు బాలల హక్కుల కోసం బాల కార్మిక నిర్మూల కోసం బాల్య వివాహ నిర్మాణం కోసం గత రెండు దశాబ్దాలుగా మన బాలలహక్కుల ప్రజావేదిక కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు తల్లిదండ్రులు వేడుకుంటున్నాం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరంతరంగా పేదబడుగు బలహీన వర్గాల కోసం ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల మోత తప్ప ఏమి ఉండదని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు అందుకే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల చేర్పిస్తే క్రమశిక్షణ క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులకు సృజనాత్మ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్నాం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేత కోసం గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాలు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు మేధావులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించినందుకు కృషి చేయాలని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ నేత ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు, తూటు సంపత్ రెడ్డి, గంగాధర రమేష్,పి. రమేష్,పాల్గొన్నారు.

## బత్తుల మహేందర్‌పై దాడి చేసి, తీవ్రంగా గాయ పర్చిన

# ట్రైనీ ఎస్ఐని సస్పెండ్ చేసి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య**

**సైదాపూర్,మే21(పీపుల్స్.డైరీ)** కరీంనగర్ జిల్లా, సైదాపూర్ మండలం, గొల్లగూడెం గ్రామానికి చెందిన 40 ఏళ్ల బత్తుల మహేందర్ ఎమ్మెస్సీ బీఈడీ చదివి, ఏ ఉద్యోగమూ రాక స్థానికంగా కూల్ డ్రింక్స్ ని హోల్ సేల్ గా సరఫరా చేస్తూ జీవనం గడుపుతున్న చిరు వ్యాపారి. కులం రీత్యా ఎస్సీ మాదిగ. ఈనెల ఎనిమిదవ తేదీన అతనిపై జరిగిన సైదాపూర్ పోలీసులు అకారణంగా దాడి చేశారు. లస్మన్నపల్లి గ్రామం, సోమారం శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా పని మీద వెళ్లి తిరిగి వస్తున్న మహేందర్‌ను ఆపారు. ఫోన్‌లో మాట్లాడుతూ, పోలీసులకు భయపడటం లేదన్న అహంతో ట్రైనీ సబ్ఇన్‌స్పెక్టర్ భార్గవ్ గౌడ్, కానిస్టేబుల్స్ ఆకాశ్ రెడ్డి, రవికుమార్‌లు మహేందర్ పై అన్యాయంగా దాడి చేసి కొట్టారు. అతని రెండు చెవులపై బలంగా అనేకసార్లు మోదటం వలన రెండు చెవుల్లో కర్ణభేరీలు పగిలిపోయి రక్తం ధారలు కట్టిందని మానవ హక్కుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిపందిళ్ళ రంజిత్ కుమార్, మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిడాక్టర్ ఎస్. తిరుపతయ్య అన్నారు. రెండు చెవులలో ఇప్పుడు వినికిడిశక్తి తగ్గిపోయింది. కండ్లచుట్టూ, వీపుపైనా ఈరోజుకీ తీవ్రమైన గాయాలు కనిపిస్తున్నాయి. రక్తస్రావమవుతున్నా ఆపకుండా కొట్టడమేగాక, అదేరోజు రాత్రి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసిన మహేందర్‌ను పోలీసులు నిర్బంధించి, బెదిరించి, ఆయన చేతనే అక్రమంగాక్షమాపణపత్రం రాయించుకున్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులనాన్నిటినీ అవమానించే విధంగా ఉన్నాయి. ఈ దౌర్జన్యాన్ని హ్యూమన్ రైట్స్ ఫోరం తీవ్రంగా ఖండిస్తున్నది. ఇది ఎటువంటి యాదృచ్ఛిక లేదా "అపవాద" ఘటన కాదని వారు పేర్కొన్నారు. ఇది పాలకవ్యవస్థలో మారుతున్న ప్రమాదకర ధోరణికి సంకేతం. ఎన్నికలకు ముందు 'రాజ్యనిర్బంధాన్ని అంతం చేస్తాము' అని ఏడవ హామీగా ఇచ్చిన పార్టీ అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ప్రజలపై రెట్టింపు హింసను ప్రయోగిస్తున్న తీరు అత్యంత ఆందోళనకరమైనది. ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థను ప్రజలపై దాడికి ఆయుధంగా వాడు కోవటం, అదేఅదనుగా పోలీసులు ఇష్టా రాజ్యంగా, దౌర్జన్యపూరితంగా వ్యవహ రిస్తూ పౌరుల గౌరవాన్నీ, హక్కులనూ కాలరాయడం ప్రజా స్వామ్య వ్యవస్థకు సవాలుగా భావించ వలసి వస్తుంది. ఈ దాడిమానవ హక్కుల పైననే కాక, రాజ్యాంగ విలువలపై, సామాజిక న్యాయంపై, ప్రజాస్వామ్య సాంప్ర దాయంపై కూడా దాడి. పోలీసు వ్యవస్థలో ఇంకా పూర్తిగా కూడా కుదురుకోని ట్రైనీఎస్సైనే ఈస్థాయిలో దౌర్జన్యం చేయగలిగా డంటే అదిఅతని మానసిక వైకల్యమా లేకపోలీసులు ఏంచేసినా చెల్లుతుందని ఊహించు కుంటున్నాడో అతని పైస్థాయి అధికారులే చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అతనిపై ఏ చర్యా తీసుకోకపోతే దాన్ని పోలీసు వ్యవస్థ చేసిన దౌర్జన్యంగా పౌర సమాజం భావిస్తుంది,హ్యూమన్ రైట్స్ ఫొరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిళ్ల రంజిత్ కుమార్ మరియు వేదిక సభ్యులు కొయ్యడ కొమరయ్య, ముక్కెర సంపత్, కన్నూరి సదానందం, బిక్షపతి, సమ్మెట అచ్యుత్‌లతో కూడిన నిజ నిర్ధారణ బృందం గొల్లగూడెంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. బాధితుడి ఒంటిపై ఉన్న గాయాలను, మెడికల్ రిపోర్టులను, వాంగ్మూలాలను స్వీకరించి ఇదికచ్చితమైన హక్కుల ఉల్లంఘనగా పరిగణిస్తూ, ఈ దుర్ఘటనపై రాష్ట్ర మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్లకు, ఎస్సీ ఎస్టీ కమిషన్లకూ అధికారికంగా ఫిర్యాదు చేస్తున్నాము. ఇది ఒక స్పష్టమైన రాజ్యహింస చర్యగా, ఎస్సీ ఎస్టీ అత్యాచార పరిధిలోకి వచ్చే నేరంగా నిర్ధారిస్తున్నాము.



హ్యూమన్ రైట్స్ ఫోరం డిమాండ్లు:

1. బాధితుడు మహేందర్‌కు తక్షణ వైద్యసహాయం, న్యాయ పరిరక్షణ కల్పించాలి.
2. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే కల్పించుకొని ఎస్సై భార్గవగౌడ్, కానిస్టేబుల్స్ ఆకాశ్‌రెడ్డి, రవికుమార్ లపై క్రిమినల్ కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలి.
3. ట్రైనీఎస్ఐని, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసి, ఘటనపై స్వతంత్ర న్యాయవిచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
4. ప్రభుత్వ తరఫున ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నేరం కింద న్యాయపరమైన పరిహారం బాధితుడికి ప్రకటించాలి.
5. భవిష్యత్తులో అతనికి లేదా అతని కుటుంబానికి ఎటువంటి బెదిరింపులు లేకుండా భద్రత కల్పించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిపందిళ్ళ రంజిత్ కుమార్, మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిడాక్టర్ ఎస్. తిరుపతయ్య డిమాండ్ చేశారు.

## పేదలకు అందని ద్రాక్షగా ఇందిరమ్మ ఇండ్లు

**గాడి తప్పుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు**

**బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాంకాల రమేష్**



**కోహెడ,మే 21(పీపుల్స్ డైరీ)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాంకాల రమేష్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేసింది ప్రతి పల్లెల్లోనూ గ్రామ కమిటీ ఖరారు చేసిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని నిబంధనలు కూడా పెట్టింది కానీ ప్రజా ప్రభుత్వంలో నిజమైన పేదలకు పారిశుద్ధ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు అందట్లేదని ఇందిరమ్మ కమిటీల పేరుతో గ్రామాలలో నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందడం కష్టతరంగా మారింది రాజీవ్ యువ వికాస పథకం నిరుపేదలను గుర్తించి జీవన ఉపాధిగా బతకడానికి వారికి అందియాలని మా పథకాలు మాకే అంటే సామాజిక ప్రజల పరిస్థితి ఏంటి ప్రభుత్వం ఏదైనా ప్రజల కోసమే చేయాలి ఈ ప్రజా పాలన అని పేరు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితి మాత్రం తీసుకురావద్దని పారిశుద్ధ కార్మికులకు నిరుపేద ప్రజలకు గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నిరుపేదలకు అండగా పెద్ది వెంకటనారాయణ గౌడ్




**భీమదేవరపల్లి,మే21(పీపుల్స్‌డైరీ) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని కి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్,వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతుసహాయంచేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు.కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా,కొలుగురిరాజు,అధరిరవి,గనవెయినకొమురయ్య,పోగులశ్రీకాంత్,కిషన్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో ఏడో రోజుకు చేరుకున్న సరస్వతి పుష్కరాలు

**త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు...**

**కాళేశ్వరంలో మహా సరస్వతిగా భక్తులకు దర్శనం**

**గణపురం,మే21(పీపుల్స్‌డైరీ) :** చారిత్రాత్మక నేపథ్యాన్ని, ప్రకృతి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్దీ దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు,శివుడు ఒకేపానవట్టంపై సాక్షాత్కరించ డమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్‌లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌడ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్ధానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే బౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్ధానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.



ఈమెకు ఒక చేయలేదు అయినాసరే ఉన్న ఒక్క చేతితో గోదావరి అందాలను గోదారి చిత్రీకరిస్తున్న దృశ్యం







**అక్కడ అలా ఇక్కడ ఇలా...**

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

**ఏడో రోజున..**

పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రాదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆధ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత. గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిధ్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌యస్ పార్టీపై

# కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

**బిఆర్‌యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**

**హుస్నాబాద్, మే 21, (పీపుల్స్ డైరీ)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ కాలం వెల్లబుచ్చుతుంది తప్పా ప్రజలకు ఓరుగపెట్టింది ఏమి లేదు బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టులు దాదాపు అన్ని పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేస్తా అని చెప్పినారు అధికారంలోకి వచ్చి 17నెలలు గడిచినా హామీలను అమలు చేయలేదు కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి జరిగింది అని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్ళించే%శీ%దుకు కేసీఆర్ పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు తప్ప ప్రజల కష్టాలు తీర్చుదాం అని ఆలోచన చేయడం లేదు అధికారం వచ్చి సంవత్సరం దాటినా ఇంకా ప్రతి రోజు బి ఆర్ యస్ పార్టీ పై విమర్శలు చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనికి పరిపాలన చేతకాక బి ఆర్ యస్ పార్టీ పై కక్ష



సాధింపు చర్యలకు దిగుతుంది ప్రజలు అన్ని గమనిస్తున్నారు ప్రజలు అవసరం వచ్చినప్పుడు సరి అయినా సమాధానం చెప్పుతారు అని తెలుపుతున్నాం కనీసం ఎప్పటికైౖ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బి ఆర్ యస్ పార్టీ పై కక్ష సాధింపు చర్యలు మానుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేర్చలని డిమాండ్ చేస్తున్నాం.-/

## వధూవరులను ఆశీర్వదించిన

# మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**భీమదేవరపల్లి మే21( పీపుల్స్ డైరీ):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సాయి గార్డెన్స్ లో బుధవారం జరిగిన (విజయ క్రాంతి )పాత్రికేయులు గౌడ బాలాజీ-అనురాధ దంపతుల కుమార్తె వర్ష-వివేక్ ల వివాహ మహొత్సవానికి హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డా.సుధీర్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ వేడుకల్లో పీవీ మదన్మోహన్,మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్,పాత్రికేయులు కాశిరెడ్డి ఆదిరెడ్డి,మాజీ ఎంపీపీ జక్కుల అనిత,బిఆర్ఎస్ నాయకులు మాడుగుల అశోక్,పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో

# పాల్గొన్న పోలేపల్లి నాగలక్ష్మి



**హసన్‌పర్తి ,మే 21 (పీపుల్స్ డైరీ):** గత నెల ఏప్రిల్ 30 నుండిమే3 వరకు నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేట కు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి, తండ్రి (పోలేపల్లిరాజు) పాల్గొనిమంచి ప్రతిభ కనబరచినందుకు మరియు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని మరియు కోచ్ నీ అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## మొలుగుమాడులో పైలెట్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, మే 21 (పీపుల్స్ డైరీ) :** భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం-2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు. గతంలో 1930 సంవత్సరంలో భూ సర్వే జరిగిందని, నేడు అదే భూమిపై వంద మంది యాజమాన్యం వారసత్వంగా ఉండే అవకాశం కూడా ఉందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం చే శిక్షణ అందించి అందుబాటులో పెడుతుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా ద్వారా కొనుగోలు జరిగిన లావాదేవీలు మన ఖమ్మం జిల్లాలో దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో కూడా మమ్మల్ని పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని, నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరుగుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భూ హక్కుల యాజమాన్య ఆర్డర్లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాలలో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుందని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాల ను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరా లను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి నంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులున్నారు.

# కేసీఆర్‌కు నోటీసులివ్వడం ముమ్మాటికీ కక్ష సాధింపే : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**వరంగల్, మే 21 (పీపుల్స్ డైరీ) :** కాళేశ్వరంతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన కేసిఆర్ కు నోటీసులు ఇవ్వడం దురదృష్టకరమని వరంగల్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల సుపరిపాలన అందించి అన్ని రంగాలలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం భావోద్వేగా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకమని, ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు మొత్తం 3బ్యారేజీలు,15 రిజర్వాయర్లు, 9 సబ్ స్టేషన్లు, 21పంప్ హౌస్ లు, 203 కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్, 1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్, 240టీఎంసీల నీళ్ల వినియోగం కాళేశ్వరం ప్రత్యేకతని వెల్లడించారు. మేడిగడ్డ మొత్తం 85పిల్లర్లలో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదని, రాజకీయ దురుద్దేశంతో, కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగిందని మండిపడ్డారు. తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారన్నారు. చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారని, ఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదన్నారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, అబద్ధాలతో దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు.

# పట్టుబడ్డ దొంగల ముఠా...

## అరెస్ట్ చేసిన ఎస్ఐ నిరంజన్ రెడ్డి



**పెద్దకడబూరు, మే 21 (పీపుల్స్ డైరీ) :** మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో నివసిస్తున్న కురువ మహాదేవ, గుడిసెలు రంగమ్మ ల ఇంట్లో 11-05-2025 తేదీన ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. అయితే బాధితులు కురువ మహాదేవ ఇంట్లో ఒకటిన్నర గ్రాముల బంగారం మరియు రంగమ్మ ఇంట్లో 6గ్రాముల బంగారం, 24తులాల వెండి, 51000 రూ నగదు దొంగతనం జరిగిందని పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ ఐ దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఎట్టకేలకు 21-05-2025 బుధువారం రోజున ఆ దొంగలను ఎస్ఐ నిరంజన్ రెడ్డి పట్టేశారు. ఇంట్లో దొంగత నం కేసులో దొరికిన ముద్దాయిలు 1.బోయ ఉరుకుందు, 2.సుగూరు హరికృష్ణ, 3.బోయ నరసింహులు గా గుర్తించి వారిని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు. వారి దగ్గర నుండి 24 గ్రాముల బంగారు ఆభరణాలు, 24 తులాల వెండి ఆభరణాలు, 51000 రూ నగదును రికవరీ చేశారు. ఇలాగే ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నిరంజన్ రెడ్డి హెచ్చరించారు... అలాగే మండల పరిధిలో ప్రతి గ్రామంలో నివసిస్తున్న ప్రజలు ఎవరైనా వలసలు వెళ్తున్నప్పుడు తమ ఇంట్లో విలువైన నగలు గాని మరియు డబ్బులు గాని పెట్టి వెళ్ళరాదని, ఒకవేళ అలా వెళ్లాల్సి వస్తే విలువైన వస్తువులను భద్రతగా దాచుకొని వెళ్లవలసిందిగా ఆయన ప్రజలకు సూచించారు...

# కేసుల ఛేదనలో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి జిల్లాకు గుర్తింపు



**పటాన్‌చేరు, మే 21 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న ఇన్స్పెక్టర్స్ రవీందర్ రెడ్డి, శివలింగం లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితునికి మరణ శిక్ష విధించడంలో బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, హెడ్.కానిస్టేబుల్ రఫీక్, సీత్య నాయక్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో బెస్ట్ కన్విక్షన్ గా అవార్డ్ అందుకోవడం జరిగిందని కేవలం వారం రోజుల వ్యవధిలోనే సుమారు 3 కోట్ల విలువ గల ఆస్థి సంభందిత నేరాన్ని ఛేదించి, అత్యుత్తమ కేసుల ఛేదనలో జహీరాబాద్ ఇన్స్పెక్టర్ శివలింగం రాష్ట్ర స్థాయిలో జిల్లా గుర్తింపు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో అధికారుల కృషిని అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు.

# డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కమిషనర్

**కార్పొరేషన్, మే 21 (పీపుల్స్ డైరీ) :** నాలల డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హనుమకొండ పరిధిలోని నయీమ్ నగర్ నాల, మంగలి వాగు బ్రిడ్జి నాలాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి డిసిల్టింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు విస్తృతంగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో హనుమకొండ పరిధిలో వెంటనే డిసిల్టింగ్ ప్రక్రియను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాలాల్లో పూడికతీత ప్రక్రియ వేగంగా చేయాలన్నారు.

# లక్ష్మీ దీప్తికి గణితంలో పీహెచ్డీ



**పటాన్‌చేరు, మే 21 (పీపుల్స్ డైరీ) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి వి.డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గ దర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 4వ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నల్లలో ప్రచురించినట్టు తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం అధిక-ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో సైన్స్ ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు అదృష్టం

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మే 21 (పీపుల్స్ డైరీ) : ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప-మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా-వెంకటరామారావు దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ... మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, మే 21 (పీపుల్స్ డైరీ) :** మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వ హించే ఇంటర్మీడి యట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెం టరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్దడి ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్-2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com